క్లుప్తంగా

భగత్‌సింగ్ జీవితం యువతకు ఆదర్శం


భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

హయత్‌నగర్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో రాణించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పేర్కొన్నారు. భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా గురువారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని యువత చెడు వ్యసనాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు హరిసింగ్‌నాయక్, వేణుగోపాలచారి, నవనీత, అరుణ, పుల్లయ్య, సైదులు, సుజాత, దేవమ్మ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


చెక్కును అందజేస్తున్న శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

తలకొండపల్లి: జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండలం జగన్‌బోయిన్‌పల్లికి చెందిన జయమ్మకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ. 24,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరయింది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్ గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి, రామస్వామి, శేఖర్, చంద్రయ్య, యాదమ్మ, శ్రీకాంత్, మల్లేష్, యాదయ్య, శంకరయ్య, విజయ్, మధు, లక్ష్మీకాంత్, భగవంతు, వెంకటయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: మండలంలోని పోలెపల్లికి చెందిన ఒగ్గు తానయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం వివిధ పార్టీల నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ. 5వేలను నాయకులు లాలయ్య, బుచ్చిరెడ్డి, వెంకటయ్య అందజేశారు. పోలెపల్లి ఎంపీటీసీ కుమార్ రూ. 5 వేలు , బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఒగ్గు ప్రభాకర్ రూ. 5 వేలు అందజేశారు.

కొనసాగుతున్న ఆశ వర్కర్ల సమ్మె


చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న ఆశలు

ఆమనగల్లు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మె గురువారం నాల్గవ రోజు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశలు మాట్లాడుతూ.. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సల్మాబీబీ, అలివేలు, నిర్మల, అనిత, మంజుల, విజయ, స్వరూప, సక్కుబాయి, గౌరి, సంతోష, వరలక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న కార్మికులు

ఆమనగల్లు: మున్సిపల్ కార్మికుల తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను కోరారు. పట్టణంలో గతవారం రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ కలిసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు విజయ్‌కుమార్, యాదమ్మ, మహేశ్‌యాదవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర.. నిమజ్జనాలు

గణనాథుల నిమజ్జనం వైభవంగా సాగింది. డీజేల మోతలు, దప్పుల చప్పుళ్లు.. యువతీ యువకుల డ్యాన్సులతో ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.. చెరువుల వద్దకు పెద్దఎత్తున వినాయక విగ్రహాలు తరలిరావడంతో భక్తుల భారీ చేరుకొని వినాయకుడికి వీడ్కోలు పలుకుతున్నారు. జై బోలో గణేశ్ మహరాజ్‌కి జై.. గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలతో హోరెత్తిస్తున్నారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.


తర్కయంజాల్: నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


తర్కయంజాల్: మాసబ్ చెరువులో వినాయకుడి నిమజ్జనం చేస్తున్న భక్తులు


ఇబ్రహీంపట్నం: తట్టిఖానా చెక్‌డ్యాంలో వినాయక నిమజ్జనం


ఇబ్రహీంపట్నం: ఆటపాటలతో సాగుతున్న వినాయక ఊరేగింపు


ఇబ్రహీంపట్నం: వినాయకుడిని దర్శించుకున్న షీ టీం డీసీసీ ఉషావిశ్వనాథ్


ఇబ్రహీంపట్నం: తట్టిఖానా చెక్‌డ్యాం వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బందికి సూచనలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ రవీంద్రసాగర్


ఇబ్రహీంపట్నం: నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు


తలకొండపల్లి: పూజలు చేస్తున్న సర్పంచ్ కుమార్ తదితరులు


తుర్కగూడలో నవభారత్ యూత్ వినాయక లడ్డూను దక్కించుచున్న సుధాకర్‌రెడ్డి


ఇబ్రహీంపట్నం: శేరిగూడ హనుమాన్ దేవాలయం వినాయక లడ్డూను కైవసం చేసుకున్న శ్రీరాములుగౌడ్


చింతపట్లలో గణపతి లడ్డూను దక్కించుకున్న కాంగ్రెస్ నేత అమృతాసాగర్, కేసరీసాగర్ దంపతులు


తాడిపర్తిలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూను దక్కించుకున్న ముప్పిడి చిరంజీవి

నేడు పీఏసీఎస్ సమావేశం

ఇబ్రహీంపట్నం రూరల్: రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం నేడు(శుక్రవారం)జరుగుతుందని ఎంపీపటేల్‌గూడ పీఏసీఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఉ.10:30 గంటలకు సహకార సంఘం భవనంలోనే సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. డైరెక్టర్లు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

30న జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

కడ్తాల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 30న, 67వ స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు, జోనల్ క్రీడల కార్యదర్శి భీముడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉ. 9 గంటల 30 నిమిషాలకు వాలీబాల్ క్రీడాపోటీలు ప్రారంభమవుతాయని, పోటీలకు ఎంపికైన క్రీడాకారులు, సకాలంలో పోటీలకు హాజరుకాగలరని కోరారు. క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ , అధికారులు హాజరవుతారని తెలిపారు.

రాములమ్మ మృతికి పలువురి నివాళి

ఆమనగల్లు: మాడ్గుల మండలం చంద్రాయణపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్ తల్లి రాములమ్మ గురువారం మృతి చెందింది. రాములమ్మ మృతదేహాన్ని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మండల గౌడసంఘం అధ్యక్షుడు నర్సింహాగౌడ్‌లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుమారుడు దుర్గయ్యగౌడ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు వెంకటేశ్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, తిరుపతయ్యగౌడ్, శేఖర్‌గౌడ్ ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

షాద్‌నగర్‌రూరల్: జనని చిన్న పిల్లల ఆస్పత్రిలో నేడు (శుక్రవారం) నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చందూలాల్ రాథోడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. వయస్సుతో నిమిత్తం లేకుండా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. అవగాహన కొరవడి అకాల మరణం చెందుతున్నారని అన్నారు. శారీరక శ్రమ లేకపోవడం, ఆహారపు అలవాట్లలో మార్పులు, నూనె పదార్థాలు, ధూమపానం ఎక్కువగా తీసుకోవడంతో గుండెకు సంబంధించిన వ్యాధులు వచ్చేఅవకాశాలు ఉంటాయని వివరించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె ప్రారంభం


ఆమనగల్లు: మాట్లాడుతున్న కురుమయ్య


యాచారం: సమ్మె నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన సిబ్బంది

ఆమనగల్లు: పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు సమ్మెను ప్రారంభించారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు జీఓ నం.8 ప్రకారం పెంచిన జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కొత్త మెనూను సవరించాలన్నారు. అలాగే, మార్కెట్ ధరలకు అనుగుణంగా గుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ అధ్యక్షురాలు సత్తమ్మ, కార్యదర్శి పద్మమ్మ, సభ్యులు గోజీ, అలివేలు, భీమమ్మ, పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మెలు

యాచారం: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూఅంగన్‌వాడీ సిబ్బంది, ఆశవర్కర్లు, మధ్యాహ్న సిబ్బంది నిరవధిక సమ్మెలు కొనసాగుతున్నాయి. యాచారం గ్రామ పంచాయతీ ఎదుట ఆయా శాఖల సిబ్బంది సమ్మెలు చేస్తున్నారు. మద్దతుగా సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఓ 8 ప్రకారం పెంచిన జీతాలను వెంటనే ఇవ్వాలన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ ఎదుట బైటాయించి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా మెనును సవరించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడిగా పాండురంగారెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడిగా ఏదుళ్ల పాండురంగారెడ్డిని నియమించారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పని చేశానని తెలిపారు. యువజన కాంగ్రెస్ నుంచి మండల, నియోజకవర్గం స్థాయి బాధ్యతలు చేపట్టానని చెప్పారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్‌గా పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించానని తెలిపారు. నా నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జెడ్పీటీసీ మహిపాల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీషర్టుల పంపిణీ


సభ్యులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన షాబుద్దీన్

కడ్తాల్: మండల పరిధిలోని మక్తామాధారంలో నేను సైతం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన సందర్భంగా, ఉత్సవ కమిటీ సభ్యులకు ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ గురువారం టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ, కుల మతాలకతీతంగా జరిపే పండుగ వినాయకచవితి అని అన్నారు. నేను సైతం యూత్ సభ్యులకు, గ్రామ ప్రజలకు స్వామి వారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్, సభ్యులు శ్రీకాంత్, అనిల్, మురళి, శేఖర్, మల్లేశ్, శివ ఉన్నారు.

గోలి శ్రీనివాస్ రెడ్డికి సన్మానం


శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీటీసీ తదితరులు

తలకొండపల్లి: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసురెడ్డిని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గురువారం ఘనంగా సన్మానించారు. ఇటీవల గోలి శ్రీనివాసురెడ్డి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైయ్యారు. హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో జెడ్పీటీసీ వెంకటేష్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శ్రీనివాసురెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మండల హోదా ఇచ్చే వరకు దీక్షలు కొనసాగిస్తాం

జేఏసీ నాయకులు రేణురెడ్డి


రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జేఏసీ నాయకులు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించేంతవరకు దీక్షలు కొనసాగుతాయని జేఏసీ నాయకులు రేణురెడ్డి అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంత వరకు దీక్షలు చేస్తామని పేర్కొన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారం 88వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల ఏర్పాటుకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు, వనరులు అన్ని ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి పరంగా గట్టుఇప్పలపల్లి అన్ని రంగాల్లో ముందంజ ఉందన్నారు. తలకొండపల్లి వెళ్లి పనులు చేసుకోవాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, గట్టుఇప్పలపల్లిని మండలం కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు దామోదర్, డేవిడ్, రేణురెడ్డి, చంద్రయ్య, నరసింహ, చెన్నయ్య, శివయ్య, వెంకటేష్, రాంరెడ్డి, సాయి, యాదయ్య, కృష్ణయ్య, కొండల్ వాల్మీకి, మల్లయ్య, అంజయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

‘చలో మత్స్యభవన్’ వాల్ పోస్టర్ ఆవిష్కరణ


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ నేతలు

ఇబ్రహీంపట్నం: మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లను ప్రతి బడ్జెట్‌లో కేటాయించాలని, అన్ని రాజకీయ పక్షాలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని మత్స్యకారులు, కార్మిక సమాఖ్య జాతీయ కార్యదర్శి బాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా డిమాండ్ చేశారు. వచ్చే నెల 3న నిర్వహించే చలో మత్స్యభవన్ వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన మత్స్యకారులకు చట్టసభల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చనమోని శంకర్, రాఘవేందర్, నర్సింహా, సీతయ్య, మంగలు పాల్గొన్నారు.

వికలాంగులందరికీ పింఛన్లు ఇవ్వాలి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రాజు, శ్రీనువాస్‌చారి తదితరులు

యాచారం: వికలాంగుల పింఛన్‌ను రూ.10 వేలకు పెంచాలని, వికలాంగుల సంక్షేమానికి ‘వికలాంగుల బంధు’ పథకాన్ని అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి జెర్కొని రాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని నానక్‌నగర్‌లో గురువారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాలున్న 43 లక్షల మంది వికలాంగులున్నారని వారిలో కేవలం 5 లక్షల మందికే పింఛన్లు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే వారందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలపై ఈ నెల 9న చలో హైదరాబాద్ కార్యక్రమం ఉందని అత్యధిక సంఖ్యలో వికలాంగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగార్జునచారి, మండల కార్యదర్శి రాములు, నాయకులు చెన్నయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కడ్తాల్: మండలం పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లింలు ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని మజీద్ అర్షద్‌లో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు, ప్రత్యేక నమాజ్ చేసి జాగరణ నిర్వహించారు. మానవులంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా మత గురువులు తహదీప్, హఫీజ్, మాశుష్‌లు మిలాద్ ఉన్ నబీ ప్రాముఖ్యతను వివరించారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం మసీద్ అర్షద్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్ జానీమియా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మజీద్ అర్షద్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్ జానీ, మజీద్ ఖుబా కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు జావీద్, లాయక్‌అలీ, జహంగీర్‌అలీ, ఇర్షాద్, వాహబ్, అశ్రఫ్, మోహిన్. లతీఫ్. యూసుఫ్, అతీక్, హిమాయత్ అలీ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుంచి కాపాడండి


సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి తదితరులు

యాచారం: కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులకు పడుతున్నామని పలుమార్లు ఫిర్యాదులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని యాచారం గ్రామ పెద్దలు వాపోయారు. గురువారం మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, విశ్రాంత ఉపాధ్యాయుడు రెడ్డి వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు శ్రీనువాస్‌చారి, భూపతిరెడ్డి, జంగయ్యగౌడ్, జోగు కృష్ణ, దశరథ తదితరులు సమావేశం అయ్యారు. రాత్రి, పగలు తేడా లేకుండా కోతులు ఇళ్లల్లోకి, దుకాణాల్లోకి చొరబడి ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వివరించారు. ఎంత ఖర్చు అయినా చేసి కోతులను పట్టేవారిని తీసుకువచ్చి కోతుల బెడద నుంచి గ్రామస్తులను కాపాడాలని వివరించారు. ఆర్థిక వనరుల కోసం ఎంపీపీ కొప్పు సుకన్య, గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ లలితల ఆధ్వర్యంలో వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటై కోతులను పట్టుకోవడం కోసం అవసరమయ్యే నిధులను సేకరిద్దామని తీర్మానం చేశారు.